# ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసిన శివప్ప



## హైదరబాద్ లో

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఆయన గురువారం
సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు.

నేడు ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరవుతారు. బహిరంగ సభ సక్సెస్ కోసం సన్నాహాలు
పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్న నేతలు
కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాట్లు
దేశవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసేందుకు ఖర్గే టూర్

**తెలంగాణ / సంగారెడ్డి బ్యూరో , జూలై 03 (డైలీ రిపోర్ట్):**

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను రాష్ట్ర కాంగ్రెస్ నేత శివప్ప కలిశారు. గురువారం నాడు ఖర్గే ఢిల్లీ నుంచి నేరుగా హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ కు చేరు కున్నారు. అక్కడ ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,ప్రభుత్వ సహాదారు షబ్బీర్ అలీ , జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ , రాష్ట్ర కాంగ్రెస్ నేత శివప్ప తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. శుక్రవారం నాడు ఎల్బీ స్టేడియంలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ,బ్లాక్ , మండల శాఖల అధ్యక్షులతో పాటు బూత్ కమిటీ సభ్యులు, క్రియాశీల కార్యకర్తలతో ఖర్గే సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంతో సిద్ధిపేట నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను హైదరాబాద్ కు తరలిస్తామని శివప్ప తెలిపారు. కాంగ్రెస్ పార్టీనిబూత్ స్థాయి నుంచి బోపేతం చేయడంతో పాటు పార్టీ క్యాడర్ లో ఉత్సాహాన్ని నింపేందుకు ఎల్బీ స్టేడియంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.